


సినిమాకొస్తానంది క్లాస్‌మేట్ కమల.

సుధాకర్ మనసు తేలిపోతోంది.

మునిసిపాలిటీ రోడ్డుమీదే నడుస్తున్నా, మబ్బుల్లో విహరిస్తున్నట్టుందతనికి.

వాచీ చూసుకున్నాడు. అయిదుగంటలవుతోంది. సాయంత్రం వెలుగులు మబ్బుల అంచులమీద ఆఖరుసారిగా మెరుస్తున్నాయి.

రూములో ఉన్నంతసేపూ చికమకగా అనిపించింది అతనికి. ఎప్పుడెప్పుడు బయటపడి బాలాజీ (ఏసీ) థియేటర్ ముందు వాలుతానా అని ఒకటే తొందర. తీరారోడ్డెక్కాక, కాలం కుంటుతూ నడుస్తున్నట్టు అనిపించసాగింది.

థియేటర్ దగ్గరికి కమల సరిగ్గా ఆరుగంటలకి వస్తానంది. తను అయిదూ యాభైకి వెళ్ళినా చాలు!

హాస్టల్‌నుంచి కమల నడిచివచ్చినా అయిదు నిమిషాల్లో థియేటర్ చేరుకుంటుంది. తనకు రూమునుంచి థియేటర్ చేరటానికి పదిహేను నిమిషాలు చాలు! మరి, ఇంత ముందుగా తను ఎందుకు బయలుదేరినట్టు?

తొందర! రూములో కాలునిలవలేదే! ఎందుకు? ఎందుకు?

ఎందుకంటే-అందుకూ ఓ కారణం ఉంది ఆడపిల్లతో సినిమాకు వెళ్ళటం ఇదే తొలిసారి తనకు! సంవత్సరాలుగా లోలోపల పేరుకుపోయిన కోరిక. ఎప్పుడూ తీరదేమో ఉండిన కోరిక – ఇవాళే – ఈ సాయంత్రమే నెరవేరబోతోంది!

ఆ ఆలోచనతోనే కించిత్తుగర్వంగా ఫీలయాడు సుధాకర్!

డిగ్రీ కాలేజీలో ఉండగా అసలు ఆడ క్లాస్‌మేట్స్ ప్రసక్తేలేదు! యూనివర్శిటీ వాతావరణంలో ఇమడటానికే మూడునెలలుపైగా పట్టింది!

తనలా మిగతా అబ్బాయిలు మందమతులు కాదేమో అని అనుమానం మొదలయింది. చేరిన రెండోరోజుకే ఆడామగా స్నేహాలు కలిసిపోయాయి. "హలో–హలో"లూ, క్యాంటీన్‌కి వెళ్ళటాలూ, చెట్లకింద కబుర్లూ, లైబ్రరీలో పలకరింపులూ.... అతి సహజంగా పరిచయాలు పెరిగిపోతున్నాయి!

సహజంగానే-జంకే స్వభావం తనది! ఏ అమ్మాయితో స్నేహం చెయ్యాలో తేల్చుకునేసరికే ఫస్ట్ టెర్మినల్ గడిచిపోయింది! తరువాత-శలవులు! శలవుల్లోనే–ఆలోచించి ఆలోచించి నిర్ధారణచేసుకున్నాడు–క్లాస్‌మేట్ కమలతో స్నేహం చెయ్యాలని!

తనయితే అంత కిందుమీదయాడుగాని క్లాస్‌మేట్ కమల చాలా చలాకీ అమ్మాయి. "హలో" అనగానే "హలో" అని బదులు పలికింది నవ్వుతూ.

ముందుగా రిహార్సల్ చేసుకున్న ముక్క–ఒక్కటీ గుర్తురాలేదప్పుడు.

"ఎలా గడిపారు శలవులు?" అని పలకరించి కమలే రక్షించింది.

"ఫరవాలేదండీ!" అన్నాడు తను. (అదేం జవాబు? తనకు జ్వరమొచ్చి, వొంట్లో ఎలా ఉందని అడిగిందా ఆ అమ్మాయి?) "మీ.... మీ" అంటూ నసిగి, "మీ నోట్సొకసారి ఇస్తారా?" అన్నాడు.

"ఏనోట్సండీ?" అంటూ నవ్వింది. తన తడబాటును కూడా ఎంత సహనంతో భరించిందప్పుడు!

అడిగిన నోట్స్ ఇచ్చింది. తిరిగి ఇస్తున్నప్పుడు గుర్తుపెట్టుకుని "థేంక్స్" చెప్పినా, ఆమె "నోమెన్షన్" అనలేదు. కావాలనే చెప్పటం లేదన్నట్టు, అసలు థేంక్స్ చెప్పాల్సిన అవసరం లేదన్నట్టు – అర్ధవంతంగా నవ్వింది.

చాలా మంచి అమ్మాయి కమల-

చాలా చక్కగా నవ్వుతుంది, చాలా అర్ధవంతంగా నవ్వుతుంది.

ఆతరువాత కమలతో స్నేహం దినదిన ప్రవర్ధమానమయింది. దూరంగా కనిపిస్తే నవ్వుతుంది, ఎదురైతే పలకరిస్తుంది, లైబ్రరీ టిక్కెట్లు ఇస్తుంది-మరియు పుచ్చుకుంటుంది, విజిటింగ్ అవర్స్‌లో హాస్టల్‌కెళ్తే ఇంటినుంచి వచ్చిన స్వీట్స్ పెడుతుంది!

అంతా బాగానేవుంది!

"కొంపదీసి ఆ అమ్మాయిని నేను ప్రేమిస్తున్నానా?" అనే అనుమానం అతనికెప్పుడూ కలగలేదు. ఆమెకైనా అట్లాంటి ఆలోచన వస్తుందని అనుకోడు. ఇద్దరిదీ కేవలం మంచి స్నేహమని ఇద్దరికీ తెలిసినట్టు.... అలా నడుస్తోంది. కాని—

కుర్రకారు స్నేహాల ధోరణులు రకరకాలు!

"ఏంగురూ! కమల నీతో చనువుగా మాట్లాడుతున్నట్టుందే! అప్పుడప్పుడూ సినిమాలక్కూడా వెళ్తున్నారేంటి?" అన్నాడొక మిత్రుడు.

"లేదు" అని చెప్పి లజ్జపడాల్సి వచ్చింది.

తెలుసు. బాగా తెలుసు.


సినిమాకు వెళ్ళని ఆడామగా స్నేహం పరిపక్వం చెందినట్టుకాదు! అదీ యువతరం యొక్క అభిప్రాయం! ఫలానా అమ్మాయి

దిగులుపడిపోయాడు సుధాకర్ చేత్తో నుదురు తుడుచుకున్నాడు

చిరుచెమట తగిలింది ఎలా? సినిమా మానుకుంటే?? మానటం

ఇష్టంలేదు కమలకు ఏంచెప్పాలి? అసలు తనకెందుకీ అవస్థ?

బుద్ధితక్కువై కదూ ఇలా సినిమా కెళ్ళబోతూ గుళ్ళోకొచ్చాడు



నాతో సినిమాకొచ్చిందంటే-అదో గొప్ప-ఏదో సాధించినటు।

'కమల సినిమాకొస్తుందా నాతో?' అని ఎన్ని రకాలుగా తర్జన భర్జనలు పడ్డాడో।

"బోర్ కొడుతోంది-ఏదైనా సినిమాకు వెళ్దామా?" అన్నాడొకరోజు. ఆరోజు లేడీస్ హాస్టల్‌కి పిక్చర్ డే అని తెలుసు.

"ఎందుకు సుధా?....హాయిగా కబుర్లు చెప్పుకుంటే బాగుంటుంది. ఈమధ్య ఏసినిమా చూసినా తెగ తలనొప్పి వస్తోంది। పాత సినిమాలైనా శాంతనయం. మరెప్పుడన్నా వెళ్ళాంలే...." అంది.

"సరే-నీ ఇషం...."

ఆ సరికి ఇద్దరిమధ్యా 'నువ్వు-నువ్వు' అనుకునే చనువుకూడా ఏర్పడింది।

'కమలకి సినిమాలంటేనే ఇష్టంలేనట్టుంది నేనెందుకు బలవంతం చెయ్యాలి? అంతగా తనే ఆ ప్రసక్తి తెస్తే-అప్పుడే చూడొచ్చు-' అనుకున్నాడు.

అనుకోకుండానే ఆ అవకాశం అనతికాలం వచ్చింది. మొన్నటికి మొన్ననే-"బాలాజీలో పాత హిందీ సినిమా వొచ్చింది-చూడాల నుంది నాకు-" అంది కమల.

తనని తీసుకెళ్ళమనలేదుగదా. ఏం చెప్పాలా-అనుకుంటూ ఉండగానే-"ఎల్లుం డెలాగూ పిక్చర్ డే కదా।.... మనిద్దరం వెళ్దామా?" అంది.

ఎగిరి గంతేశాడు (మానసికంగా।). సరే నన్నాడు.

అలా ప్రోగ్రాం ఫిక్సయింది.

తను మళ్ళీ సినిమా మాటెత్తకున్నా. కమలే స్వయంగా పోదామన్నందుకు 'గొప్పగా' ఫీలయాడు. కాలరెత్తుకోవాలని పించింది-(మానసికంగా।)

ఆడపిల్లతో జంటగా సినిమా చూడాలనే చిరకాల వాంఛ నెరవేరబోతోంది।

అందునా ఈ తొలి అనుభవం ఒక ఏసీ థియేటర్‌లో కలుగబోతూ ఉండటం-ఎంత అదృష్టం।

పాతసినిమాయే గనుక-టిక్కెట్లు దొరక్క-పోయే ఇక్కట్లు ఉండవు.

ఆటంకం లేకుండా హాయిగా కమలతో మాట్లాడుకుంటూ సినిమా చూసుకుంటూ మూడు గంటలసేపు కాలాన్ని దొర్లించవచ్చు। (గడపబోయే కమ్మటి కాలంకన్న గొప్ప స్వర్గంలేదు।)

నడుస్తూ నడుస్తూ టక్కున ఆగిపోయాడు సుధాకర్।

గుడి! ఆంజనేయస్వామి గుడి!

టైము చూసుకున్నాడు. ఐదూ ఇరవై! అంతే!

బాలాజీ థియేటర్ అక్కడికి మూడు వీధుల అవతలుంది. ఎంత తీరుబాటుగా నడిచినా అయిదు నిమిషాల నడక. అంతే! అంత ముందుగా వెళ్ళి—అక్కడ ఏం చెయ్యటం?

ఇప్పుడు గుళ్ళోకెళ్ళి కాస్సేపు గడిపితే?... అనుకుంటూనే సింహద్వారం దాటి చెప్పులు వదిలి లోపలికెళ్ళాడు సుధాకర్.


డా॥ పి. వి. కె. రావ్, B.A.
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్టు
వివాహము వాయిదా వేయనవసరములేదు.



హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్కలన. ములకు ఆయుర్వేదచికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్. తెనాలి.
ఫోన్ : 700-1010.

సినీ తారలు
శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫోటోల సెట్టు 5రూ. ఏయన్నార్, ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజుల ఫోటోల సెట్టు 6రూ. తెలుగు, హిందీతారల అడ్రసులు (ఫోనునంబర్లతో సహా) గల పుస్తకం 2రూ.ఎం.ఓ. చేయండి!
SUVARNA
వై.కె.మూర్తి
దాసరివారివీధి. విజయవాడ-2

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.

అశోకా పెన్స్ & బాల్ పెన్స్
REGD. No. 143646.
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి.

అశోకాపెన్‌వర్క్స్, తెనాలి. (ఆంధ్ర)


గుడి కూడా అప్పుడే తెరిచి నట్టున్నారు. జనం ఆట్టే లేరు.

'ఈ పరికి హాస్టల్ గదిలో ముస్తాబు చేసుకుంటూ ఉంటుంది కాబోలు—కమల' అనుకుంటూ గర్భగుడిలోకి నడిచాడు సుధాకర్.

సుధాకర్‌కు నిజానికి దైవభక్తి లేదు. అం-అలాగని కాదు. ఉందో లేదో అతనికే తెలీదు. దేవుడి మీద నమ్మకం మాట దేవుడెరుగుగాని, గుడి భక్తి మాత్రం ఉంది. అనగా—ఏమీ తోచనప్పుడు బీచీకో పార్కుకో వెళ్ళినట్టు—గుడికెళ్ళాలని పిస్తుందతనికి.

పార్థసారథి స్వామి గుడి, కోదండ రామస్వామి గుడి అని ఊళ్ళో రెండు పెద్ద గుళ్ళు ఉన్నాయిగాని, ఆ గుళ్ళకి మామూలుగా వెళ్ళాలని పించదు సుధాకర్‌కి.

పెద్దవీ, పేరున్న గుళ్ళుగనుక అవెప్పుడూ జనంతో కిటకిటలాడుతుంటాయి.

ఈ ఆంజనేయస్వామి గుడి చిన్నది. సుధాకర్ రూమ్‌కు వెళ్ళేదారిలోవున్నది. సాయంత్రాలూ జనం వస్తూంటారుగాని, గర్భగుడిలో 'క్యూ' ఉండదు. ప్రాకారంలో ఈశాన్య దిక్కుగా చిన్నమందిరంలో నవగ్రహాల ప్రతిమా మూర్తులున్నాయి. కొందరు వాటికి ప్రదక్షిణలుచేస్తుంటారు. నవగ్రహాలమందిరం ముందుగా ఎత్తుగా ఒకతిన్నెవుంది. బండలు పరిచిన ఆతిన్నె కూచోవటానికి హాయిగా ఉంటుంది. గర్భగుడిలో దర్శనంచేసుకొని ఆతిన్నెమీద కూచుని ప్రాకార సింహద్వారం వేపు చూడటం అలవాటు సుధాకర్‌కి. సింహద్వారం ప్రక్కగా ఎత్తుగా జమ్మిచెట్టు ఒకటుంది. దాని మొదట్లో నాగదేవతలున్నారు. కొందరు ఆ దేవతలకు మొక్కుతుంటారు. జమ్మిచెట్టుకు ప్రదక్షిణలుచేస్తుంటారు. సింహద్వారంగుండా జనం వస్తుంటారు, పోతుంటారు.

తిన్నెమీద కూచుని అలాచూస్తూ ఉండటం చాలాఇష్టం సుధాకర్‌కి.

దేవుడనీ, భక్తిఅనీ లేకున్నా—గుడివాతావరణం చాలాహాయిగా అనిపిస్తుంది.

దారంట వెళ్తూ, బుద్ధిపుట్టినప్పుడు గుళ్ళోకొస్తాడు. దర్శనంచేసుకుని, తిన్నెమీద కాసేపు కూచుని—వెళ్ళిపోతాడు. మనసుకి కాస్త ప్రశాంతి దొరికినట్టవుతుంది.

"ఇవాళమాత్రం నేనిక్కడ ఎక్కువసేపు ఉండిపోకూడదు"—అనుకున్నాడు సుధాకర్ తీర్థం అందుకుంటూ.

సింధూర వర్ణంలో అంజనేయస్వామి చిత్రంగా మెరుస్తున్నాడు.



**కొత్తవంట?**

పత్రికపట్టుకుని హడావుడిగా భర్త దగ్గర కొచ్చింది పార్వతి.

"ఏమండీ! నేను పత్రిక్కుపంపిన వంటకం అచ్చయిందండీ...." అంది మహా సంతోషంతో

"ఏం వంటకం అది?" అడిగాడు సుబ్బారావు.

"పుచ్చొంకాయకూర" ఠక్కున చెప్పింది పార్వతి.

-ఎ. రవీంద్రకుమార్ (వైజాగ్)

గర్భగుళ్లోంచి బైటకొస్తూ, మళ్ళీ వాచీ చూసుకున్నాడు సుధాకర్. ఐదున్నర! 'ఒక్క ఐదు నిమిషాలసేపే కూచుని—వెళ్ళిపోవాలి నేను!' అనుకున్నాడు తిన్నెవేపు నడుస్తూ.

నవగ్రహాల మందిరంలో ఇద్దరో ముగ్గురో ప్రదక్షిణలు చేస్తున్నారు అంతే!

"ఈపరికి కమల రెడీ అయివుంటుంది. మాటిమాటికీ వాచీ చూసుకుంటూ ఉంటుంది. అన్నట్టు—కమల ఏమనుకుంటూఉంటుందో ఇప్పుడు! అబ్బాయితో సినిమా కెళ్ళటం ఆమెకూ ఇదే మొదటిసారా?" అనుకున్నాడు తిన్నెమీద కూచుని.

ఈఊహ తనకెందుకు ఇంతవరకూరాలేదు? ధోరణి బట్టిచూస్తే అబ్బాయిలతో ఆమె చాలా ఫ్రీగానే ప్రవర్తించేట్టుంది. ఇదివరకు అబ్బాయిలతో పరిచయాలూ, స్నేహాలూ తప్పకుండా ఉండివుంటాయి. వాళ్ళతో సినిమాలకుమాత్రం వెళ్ళివుండదా? తనయితే ఈ సాయంత్రాన్ని ఇంత సీరియస్‌గా తీసుకుంటున్నాడుగాని....

ఈ ప్రోగ్రాం తారుమారవుతుందేమోనని ఎందుకు తనకింత ఆదుర్దా? కమలకు గుర్తుండదేమో అన్నట్టు మధ్యాహ్నం ఆమెను పనిగట్టుకుని పలకరించాడు. "కమలా! సాయంత్రము ఆరుకి—బాలాజీ దగ్గర!—"

నవ్వేసింది కమల "ఓ.కె"—అని యథాలాపంగాఅని, వెళ్ళిపోయింది.

గుళ్ళోకి జనం ఇదివరకటికంటె కాస్త ఎక్కువగానే వస్తున్నారు. ఇక వెళ్ళిపోతే,



## స్పెషాలిటీ :

"ఈరోజు స్పెషల్ ఏముంది ?" అడిగాడు ఆత్మారావు హోటల్‌కి వచ్చి.

"ఇడ్లీ దోసె టీసార్" అన్నాడు సర్వరు

"వాటిలో స్పెషాలిటీ ఏమిటి ?"

"ఇడ్లీ దోసె చిన్నటివి."

"మరి టీ ?"

"మేలురకం దుమ్ముతో...."

"అంటే ?"

"సూపర్ డస్ట్" అన్నాడు సర్వారాయుడు

-బి. రామచంద్రారెడ్డి, (అనంతపూర్)

"ఇవాళేమైనా ప్రత్యేకమా ? జనం గుంపులుగా వస్తున్నారు. లోపలికొస్తూనే చేపేపని చెప్పులు వదలటం.... చెప్పులు" అనుకుంటూ ఉలిక్కిపడ్డాడు సుధాకర్. అతని కళ్ళకు ముళ్లు గుచ్చుకున్నట్టయింది.

తను చెప్పులు విడిచిందెక్కడ? ఆపక్కనే కదా ? ఏవీ—లేవే—చెప్పులు—మరి—!

ఒక్కఉదుటునలేచి తొందర తొందరగా చెప్పులు విడిచిన చోటికెళ్ళాడు సుధాకర్. ఏడెనిమిది నెలలుగా అలవాటుగా తొడుక్కుంటున్న చెప్పుల్ని ఒక్కసారి గుర్తుచేసుకున్నాడు

నల్లటి చెప్పులు. రెండింటికీ-మధ్యనలెదర్‌తోనే బటన్స్ కుట్టివున్నాయి అంచులకి తెల్లటి లైనింగ్‌ఉంది. నల్ల చెప్పులు....ఏవీ ....ఇక్కడే వదిలాడు-ఏవీ....కనిపించవే.... నల్లటివి....

సుధాకర్ కళ్ళు బైర్లుకమ్మాయి సందె వెలుగులు ఆరిపోయాయి. గుళ్ళో లైట్లు వేశారు. అతనికి మాత్రం అంతా గజిబిజిగా, అస్పష్టంగా, పులుముడుగావుంది.

"చెప్పులు.... పోయాయి-! ఎవరో ఎత్తుకెళ్ళిపోయారు !?" కోరస్‌లా అంతర్వాణి చెవుల్లో ఘోషపెడుతోంది. "ఇంకెక్కడి చెప్పులు- పోయాయ్—పోయాయ్ !!" ఘోష రేగుతోంది

అన్ని చెప్పుల్లోనూ వెదికాడు అతను చూపుల్తో. లేవు. నల్లచెప్పులు లేవు. ఏవేవో నల్లచెప్పు లున్నాయి. తనవిలేవు. తనవి పోయాయి. "ఇంకెక్కడి చెప్పులు!— పోయాయ్-పోయాయ్ !!—"

ఇది చిన్నగుడి. చెప్పులకు కాపలావాడెవడూ లేడు. ఎవర్నీ అడగటానికిలేదు. "పోయాయ్ : పోయాయ్ !!"

పోయాయని నిర్ధారణఅయిపోయాక, నీరసంగావెళ్ళి తిన్నెమీద కూలబడ్డాడు సుధాకర్.

చెప్పుల స్థలంలోనేవున్నాయి చూపులు. కాని, లాభంలేదు. పోయాయ్ ! తను ఉన్నదీ కాస్సేపే! ఇంతలోనే పోయాయంటే— ఎవడో వాటికోసమే కాపేసి ఉండివుండాలి. చెప్పులు వదిలి తనలా గర్భగుడిలోకి వెళ్ళివెళ్ళగానే— వాడు వాటిని తొడిగేసుకుని ఉడాయించాడు.... అంతే ! పోయాయ్ !....


(Regd. by Govt. of A.P.)

# విజయ: అగ్రికల్చర్ ట్రెయినింగ్ కాలేజ్

ఆర్ట్స్ కాలేజి రైల్వే స్టేషన్ దగ్గరలో, వారసిగూడ, సికిందరాబాద్-500361

Training for Fieldman, Sub-Assistant, Garden Supervisor Junior Clerk and Junior Accountant

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ వారిచే recognise చేయబడిన Agriculture Technical Course, Banking / Accountancy Courses Complete చేసిన వారు నెలకు రు. 650/– జీతముపై, రాష్ట్ర వ్యవసాయ శాఖలోను Zilla Parishad లోను, Sugar Factories లోను, Panchayat Samithi లోను, Agriculture Banks లోను, ఇతర Private and Public Sector లలోను పైన తెల్పిన ఉద్యోగములను పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి

| Sl. No. | Name of the course | Qualification | Stipend | |
|---|---|---|---|---|
| 1. | Agriculture | 7th pass or 8th SSC/Inter/Degree failed or passed | SC/ST<br>BC/EBC<br>Others | Rs. 150/-<br>Rs. 130/-<br>Rs. 100/- |
| 2. | Banking | SSC/Inter/ Degree | SC/ST<br>BC/EBC<br>Others | Rs. 100/-<br>Rs. 75/-<br>Rs. 50/- |
| 3. | Accountancy | SSC/Inter/ Degree | SC/ST<br>BC/EBC<br>Others | Rs. 100/-<br>Rs. 75/-<br>Rs. 50/- |

ఇతర వివరములకు, దరఖాస్తు ఫారము కొరకు రు. 2–00 M.O. ద్వారా గాని, స్వయముగా గాని చెల్లించి 10 రోజుల లోపుగా పొందవలెను.

Note: M.O. కూపన్‌పై ఏ Training. కొరకో వివరముగా వ్రాయవలెను.

PRINCIPAL

వాచీలో టైము ఐదుమ్ముప్పావయింది. ఈసరికి కమలకూడా బయలుదేరుతూ ఉంటుంది. తనూ వెళ్ళాలి. ఎలా? చెప్పులు లేకుండా....

ఉలిక్కిపడ్డాడు సుధాకర్. అమ్మో—వీల్లేదు!

తన కాళ్ళు కమల కళ్ళను తప్పించుకోలేవు. ఆమె వస్తూనే అయినా గమనించవచ్చు. లేక, ఇద్దరూకలిసి థియేటర్ గేటుదాటుతున్నప్పుడో, ఆమెను నిలుచోబెట్టి తను టిక్కెట్లకి వెళ్ళినప్పుడో, బాల్కనీ మెట్లెక్కుతున్నప్పుడో, సీటులోకి వెళ్తున్నప్పుడో.... ఎప్పుడైనా ఎలాగైనా కమల గమనిస్తుంది. తన చెప్పులు లేని కాళ్ళమీద కమల చెప్పులు.... దుర్భరం! దుస్సహం! కాని—మరి ఎలా?....

రూములో మరో జత చెప్పులయినా లేవు. లేవు లేవు! జేబు తడిమి చూసుకున్నాడు! ఇవాళ్టి సినిమా ప్రోగ్రాంకని నిన్నటినుంచి దాచిఉంచుకున్న పది రూపాయల నోటు—అంతే! రూములో ఇక డబ్బుకూడా లేదు. (నెలాఖరు!) కొత్త చెప్పులు కొనగలగటం—అసాధ్యం! ఎవరైనా దారిలో మిత్రులు తారసపడితే—చెప్పులు కొనటానికి అప్పుఅడిగితే?.........ప్రయోజనంలేదు. అప్పుఅడిగే చనువున్న మిత్రులులేరు—చెప్పులు కొనటానికైనా!...

దిగులుపడిపోయాడు సుధాకర్. చేత్తో నుదురు తుడుచుకున్నాడు. చిరుచెమట తగిలింది. ఎలా? సినిమా మానుకుంటే?? మానటం ఇష్టంలేదు. కమలకు ఏంచెప్పాలి? అసలు తనకెందుకీ అవస్థ? బుద్ధితక్కువైకదూ ఇలా సినిమా కెళ్ళబోతూ గుళ్ళోకొచ్చాడు.

హఠాత్తుగా సుధాకర్ ఆలోచనలు ఒక్కచోట ఆగిపోయాయి.

ఎవడువాడు? ఎవడోగాని—ఈ సాయంత్రం తన చెప్పులు దొంగిలించి తననిలా అపహాస్యంపాలు చేసినవాడు.........వాడే—వాడే కారణం!

సుధాకర్ ముఖంలోకి రక్తం చిమ్ముకొచ్చింది. తన ఆనందాన్ని ఇంకో మనిషి ఎందుకు ధ్వంసంచెయ్యాలి? ఇప్పుడు తను ఏంచెయ్యాలి? సినిమాకువెళ్ళితీరాలి! కమలను కలుసుకునితీరాలి! చెప్పుల్లేని కాళ్ళతో కాదు!

సింహద్వారంవేపుచూస్తున్న సుధాకర్ కళ్లు మెరిశాయి. తనలాగే పొడవుగా ఉన్నాడెవరో. అప్పుడే లోపలకొస్తున్నాడు. చెప్పులు వదుల్తున్నాడు. ఎర్రటి చెప్పులు! ఇత్తడి బటన్స్ కుట్టివున్నాయి!!

* * *

ముఖాన చెమట ఒత్తుకుంటూ కమలను కలుసుకున్నాడు. సుధాకర్ బాలాజీ (ఏసీ) థియేటర్ముందు. "సారీ, కమలా!....లేటయ్యానా?....పద—పోదాం...."

"నేనూ ఇప్పుడేవచ్చాను సుధా! అరె—ఆగాగు—ఏంటి—కొత్త చెప్పులా? అవును—మధ్యాహ్నం లేవివి నీకాళ్ళకి!....కొన్నావా?"

హఠాత్తుగా ఆగాడు సుధాకర్—"కొనక?" అన్నాడు సీరియస్గా.

అనాలోచితంగానే ఆమె మాట దొర్లించిందని అతను గ్రహించేలోపలే—"సిల్లీ" అంది కమల—"ఇంత అర్జెంటుగా కొన్నావేమిటా అని.... కాని—బావున్నాయి...."

"ఊఁ?" అన్నాడు జాగ్రత్తగా సుధాకర్, తనగొంతులోవణుకు ఆమెకు తెలియనీకుండా.

❋


## శ్రీనివాస్ మెమోరియల్ వ్యవసాయ శిక్షణా కేంద్రము

(Regd. by Govt. of A.P.)

Flat No. 9, M.I.G.H. Vidyanagar Main Road, Near SVES College, Hyderabad-500044.

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ వారిచే రికగ్నయిజ్ చేయబడిన Agriculture, Accountancy. మరియు Banking Courseలకు విద్యార్థినీ విద్యార్థులకు. తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో 3 మాసముల శిక్షణ ఇవ్వబడును. పరీక్షలు Board of Technical Education వారిచే October 1981లో అన్ని జిల్లా ముఖ్య కేంద్రములలో నిర్వహించబడును.

7th Pass లేదా SSC/Inter/Degree Pass or Fail అయినవారు Agriculture Lower Grade కు Lower Grade Pass అయినవారు Higher Grade కు అర్హులు.

S.S.C., Pass లేదా Inter, Degree Pass or Fail అయినవారు Accountancy మరియు Banking Courseలకు అర్హులు.

Postal విద్యార్థులకు Notes పంపబడును. రెగ్యులర్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లు కలవు. ఉదయం మరియు సాయంత్రం తరగతులు కలవు.

Agriculture పరీక్ష పాస్ అయిన పిదప VDO, Field man, Field Asst.లుగ Accountancy మరియు Banking పరీక్షలు పాస్ అయిన పిదప LDAలుగ, జూనియర్ అకౌంటెంట్లుగ వివిధ ప్రైవేటు మరియు పబ్లిక్ సెక్టర్లలో సుమారు Rs. 600/– వేతనముగల ఉద్యోగములు పొందు అవకాశము కలదు.

అప్లికేషను మరియు ప్రాస్పెక్టస్ కొరకు Rs. 3/-లు స్వయముగ లేదా మనియార్డరు ద్వారా చెల్లించి 10 రోజులలో పొందవచ్చును.

ఆఫీసు వేళలు 10 A.M. to 5 P.M.

ప్రిన్సిపాల్